నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | మార్చి 04, 2024 | www.navatelangana.com

మానసిక ఒత్తిడిని జయించాలి

ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీ సత్య

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించే శక్తిని కలిగి ఉండాలని, ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీ సత్య అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన అవగాన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. చిన్న చిన్న సమస్యలపై అతిగా ఆలోచించి ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి,చెడులను గుర్తించి తల్లిదండ్రులను,పెద్దలను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికతో ఒక పట్టుదలను ఏర్పరుచుకుని ముందుకు వెళ్లాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వసతి గృహం అధికారి కంజర్ల రవి



కుమార్,స్థానిక ఏ ఎస్సై రవీందర్ రెడ్డి,మోటివేటర్ రాజేందర్,హాస్టల్ సిబ్బంది రాజు,సంతోష్,సునీల్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైపు.. కార్పొరేటర్ల మలుపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొ రేషన్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన 15మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధమైంది. ఇప్పటికే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం పెద్ద ఎత్తున కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. తాజాగా 'తూర్పు' నియోజకవర్గంలో 15మంది బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఆ పార్టీ వీడి ఇప్పటికే మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి టచ్‌లో వున్నారు. వీరంతా సోమవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇదిలావుంటే మే మాసం నాటికి మేయర్ గుండు సుధారాణి పదవీకాలం మూడేళ్లు పూర్తి కానుంది. ఈ క్రమంలో తన పదవిని పదిలం చేసుకోవడానికి మేయర్ సైతం కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరుగుతుంది. లేనిపక్షంలో కార్పొరేటర్లు పెద్ద మొత్తంలో కాంగ్రెస్‌లో చేరిపోవడంతో పదవీ గండం తప్పదనేది స్పష్టమయ్యింది. దీంతో మేయర్ 'గుండు' అడుగులు కూడా కాంగ్రెస్ వైపు పడుతున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అత్యంత వేగంగా రాజకీయ



సమీకరణలు మారుతున్నాయి. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలలో మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా మున్సి పాల్టీలలో అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టి ఛైర్మన్లను దింపే యడం కొనసాగుతుంది. గ్రేటర్ వరంగల్‌లో సైతం ఇందుకు రంగం సిద్ధమైంది. మంత్రి కొండా సురేఖ ప్రాతినిథ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు చెందిన 15మంది కార్పొరేటర్లను ఆదివారం సాయంత్రానికే హైద్రా బాద్‌కు చేర్చడానికి రంగం సిద్ధమైంది. వీరంతా సోమ వారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు.

'తూర్పు'కు చెందిన 15మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 12వ డివిజన్ కార్పొరేటర్ కావేటి కవిత, 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, 21వ డివిజన్ కార్పొరేటర్ గఫూర్ ఖాన్, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి, 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ, 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ, 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, 38వ డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమా దామోదర్, 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు, 41వ డివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ వున్నారు. వీరిని ఆదివారం సాయంత్రానికి హైద్రాబాద్‌కు చేర్చినట్లు సమాచారం.

నేడు కాంగ్రెస్‌లో చేరిక

'తూర్పు' నియోజకవర్గానికి చెందిన 15మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సోమవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు మంత్రి సురేఖ, భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ పక్కా స్కెచ్‌తో పావులు కదిపారు. డిప్యూటీ మేయర్‌తో పాటు మరో ముగ్గురు, నలుగురు కార్పొరేటర్లను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి నిరాకరించినట్లు సమాచారం.

నేడు సీఎం సమక్షంలో చేరనున్న 15మంది 'తూర్పు' బీఆర్ఎస్ కార్పొరేటర్లు

మేయర్ 'గుండు' అడుగులు సైతం అటువైపేనా..?!



దశలవారీగా రైతు రుణమాఫీ చేస్తాం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

రైతు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, దశలవారీగా రుణమాఫీ చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొనయమాకుల గ్రామంలో ఆదివారం గృహజ్యోతి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తల తాకట్టు పెట్టడానికైన ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గృహ జ్యోతి పథకంలో భాగంగా మీటర్లు లేని వారందరూ మీటర్లు అమర్చుకోవాలని సూచించారు. గత పాలకులు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అడుగడుగున ప్రజలను సంపూర్ణ మద్దతు లభిస్తుందని ఆయన ప్రజలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య,ఎంపీటీసీ వీరారావు, కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం,విద్యుత్ శాఖ ఎస్ఈ, ఏడి, ఏఈలు, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీఓ ప్రభాకర్, మండలపార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, సాయిలు ప్రభాకర్ గ్రామపార్టీ అధ్యక్షులు వెంకటేష్, మండల నాయకులు రాజేశ్వరరావు, తిరుపతి,రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంగెం : గృహజ్యోతి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని 200 యూనిట్ల వరకు లబ్ధిదారులకు ఆదివారం మండలంలోని గవిచర్ల గ్రామంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జీరో విద్యుత్ బిల్లులు అందించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, డీఈ బిక్షపతి, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, తహశీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవికుమార్, ఎంపీటీసీలు సంపత్‌రెడ్డి, రజిత, ఏడీఈ నరసింహారావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కుంటపల్లి గ్రామస్తులు

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో కుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంతాల ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి ఆదివారం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



వాకర్స్‌తో సమావేశమైన 'పరంజ్యోతి'

నవతెలంగాణ కాశిబుగ్గ

వరంగల్ దేశాయిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి ఆదివారం కాకతీయ యూనివర్సిటీ, పబ్లిక్ గార్డెన్‌లో వాకర్స్‌తో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరంజ్యోతి వాకర్స్‌తో కలిసి షటిల్ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాకింగ్, క్రీడలు, వ్యాయామం మనిషి ఆరోగ్యానికి ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల తగిన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జన్ను ప్రసన్న నాయకులు జన్ను అరుణాకర్, సౌరం అభిలాష్ పాల్గొన్నారు.



సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆదివారం వర్ధన్నపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ చేరారు. ఈ మేరకు వారు హైదరాబాద్ వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు.



గృహ జ్యోతి పథకం ప్రారంభం

నవతెలంగాణ-నర్సంపేట

గృహజ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఆదివారం పట్ట ణంలోని ఆర్యసమాజ్ భవనంలో గృహజ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని దొంతి ప్రారంభించి మాట్లాడారు. అర్హులైన వారందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లు పెండెం లక్ష్మీ రామానంద్, వేముల సాంబయ్య, ఎలగంటి విజయ్, డీసీపీ ,డీఈ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్

నవతెలంగాణ-నర్సంపేట

పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ఓడించి, బీజేపీ అవలంభిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో సీపీఐ (ఎం) నియోజకవర్గ ముఖ్య నాయకులకు జిల్లా కార్యదర్శి సభ్యులు ఈసంపెల్లి బాబు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు అవుతున్నా పేదలకు ఏ ఒక్క విషయంలో న్యాయం జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మత విద్వేషాలను రగిలిస్తూ తన పరిపాలన కొనసాగించుకోవడం కోసం మత కలహాలను సృష్టిస్తుందన్నారు. ఈ మధ్య కాలంలో మణిపూర్ ఘటన మనం చూశామని, రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మతకలహాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ రైతులను



నష్టం చేసేలా ప్రయత్నం చేస్తుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని దేశంలోని రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించారని సుమారుగా సంవత్సరం పాటు జరిగిన ఈ పోరాటంలో 700 మంది అమాయక రైతులను బలిగొన్న చరిత్ర బీజేపీకే ఉందని తీవ్రంగా విమర్శించారు. చివరకు రైతు పోరాటాలకు తలొగ్గి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందన్నారు. దేశంలో విద్య వైద్యానికి నిధుల కేటాయించడంలేదని, వెనుకబడిన తరగతుల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో మేధావులు, యువత, రైతులు, కార్మికులు, ప్రజలు బీజేపీని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు, బుర్రి ఆంజనేయులు, అక్కపెల్లి సుధాకర్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మొగులోజు శారదా, జగన్నాథం కార్తీక్, వజ్జంతి విజయ,ఎండీ. ఫరిదా, బిట్ర స్వప్న, సింగారపు బాబు, విలియం కేరి పాల్గొన్నారు.



బీజేపీలో చేరేందుకు 'అరూరి' రంగం సిద్ధం!

నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ పరిణామాలు ఊహించని రీతిగా మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరడం వల్ల బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం. మార్చి 4న కమలం తీర్థం పుచ్చు కునేందుకు ఆరూరి రమేష్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. వరంగల్ జిల్లా పార్లమెంట్ టికెట్ బీఆర్ఎస్ పార్టీ నుండి కడియం కావ్యకు ఇచ్చే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చర్చ సాగుతోంది. దీంతో బీజేపీలోకి వెళ్లేందుకు దాదాపు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయమై కేసీఆర్, కేటీఆర్‌లు అరూరిని బుజగించేందుకు కడియం శ్రీ హరిని పంపితే వినలేదని, తర్వాత బస్వ రాజు సారయ్యను పంపించి నప్పటికీ వినకుండా బీజేపీలోకే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. బీఆర్ఎస్‌లో ఇదే తంతు కొనసాగితే నాయకులు, కార్యకర్తలు గందరగోళ పరిస్థితిలో పడే అవకాశముందని చర్చ సాగుతుంది.

పోలియోను పూర్తిస్థాయిలో నివారించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పూర్తిస్థాయిలో పోలియోను నివారించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఆదివారం దేశాయిపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలో పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలంతా స్వచ్ఛందంగా ఐదేండ్లలోపు పిల్లలందరికీ పోలియో వ్యాక్సినేషన్ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 4,5 తేదీలలో కొనసాగుతుందని, ఇంటింటికి సర్వే ద్వారా వచ్చే వైద్య సిబ్బంది సాయంతో పోలియో చుక్కలు వేయించని పిల్లలకు వేయించేందుకు తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ ఆదివారం 90శాతం మంది పిల్లలకు వ్యాక్సినేషన్ పూర్తయిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు , తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, వైద్యాధికారి భరత్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , ఆరోగ్య పర్యవేక్షకులు కోర్నెల్, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ పరిధిలోని పైడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ లావణ్య, అంగన్వాడి, పీహెచ్సీ సిబ్బంది రాధిక, బేబీ నిర్మల, తిరుపతమ్మ ప్రభ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

14వ డివిజన్ ఎస్సార్ నగర్ లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడప మహేష్ పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తాళ్లపల్లి రాకేష్. ఏఎస్ఎం బి కరుణాదేవి. ఏడబ్ల్యూ టి.కె యశోద. ఆశ వర్కర్ యేసుమణి, కవిత. జ్యోతి, వనమాల పాల్గొన్నారు.



పర్వతగిరి : ప్రతీ ఒక్కరూ భాధ్యతగా తీసుకుని పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని పర్వతగిరి ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో, అంగన్వాడీ కేంద్రం-2లో ఆదివారం పోలియో కార్యక్రమం ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఎంలు ప్రేమలత, సామ్రాజ్య, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : రెండు చుక్కలతో పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి చేయవచ్చని ఎంపీపీ బీమగాని సౌజన్య అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారంలో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, మండల కేంద్రంలోని గీసుగొండ గ్రామ పంచాయితీలో ఎంపీపీ భీమగాని సౌజన్య,జెడ్పిటిసి సభ్యులు పోలీసు ధర్మారావు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సంగెం : మండల కేంద్రంలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, మాజీ సర్పంచులు కందగట్ల నరహరి, గుండేటి బాబు, నాయకులు మెట్టిపల్లి రమేష్, ఆగపాటి రాజు, మునుకుంట్ల మోహన్,అప్పాల కవిత, నల్లతీగల రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఫాతిమా' నవదిన ప్రార్థనలు ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఫాతిమా మాతా తిరునాళ్లలో భాగంగా ఆదివారం ఫాతిమా నగర్‌లోని ఫాతిమా కెథిడ్రల్ చర్చి ముందు బిషప్ ఉడుమల బాల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 'ఫాతిమా' నవదిన ప్రార్థనలను ప్రారంభించారు. దేవాలయంలో నవదిన ప్రార్థనలలో భాగంగా మొదటి రోజు పూజను సమర్పించారు. తొలుత పతాకాన్ని ఆవిష్కరించి కొబ్బరికాయలను సమర్పించిన అనంతరం విశ్వాసులందరూ దేవాలయంలోకి వెళ్లారు. ఫాతిమా మాత తిరునాళ్లకు ముందు 9రోజులపాటు దేవాలయంలో పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం నవదిన ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఫాతిమా కెథిడ్రల్ విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి,



సహాయ విచారణ గురువు ఫాదర్ కరుణాకర్, చర్చి విచారణ కౌన్సిల్ ప్రెసిడెంట్ బొక్కా దయాసాగర్, టామి, ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

టీఎన్‌జీఓస్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు టీ ఎన్ జీ ఓస్ భవన్లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులకు ఆటల పోటీలు,పాటల పోటీలు, వ్యాసరచన పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా మహిళలు సంతోషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతు మార్చి 6న జిల్లా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం,ఉద్యోగుల ఆత్మీయ సమావేశం,డైరీ ఆవిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేస్తున్నామని జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్టు తెలిపారు.ఉద్యోగుల సమస్యలను తీర్మానల రూపంలో ప్రజాప్రతినిదులకు అందజేస్తామని వారి సహకారంతో పరిష్కారానికి ప్రత్యేక కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అద్యక్షులు పొన్నూరు వేణుగోపాల్ కోశాధికారి మణికల రాజేష్ కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్,మోయి,జిల్లా నాయకులు జిల్లా నాయకులు సలీం,లక్ష్మి, జయంతి,రజిత,



పావని, ప్రియదర్శిని, రాజీవ్, అనుప్, ,పద్మ, శ్రీలత ,లక్ష్మి, సరస్వతి, నాగరాణి, విజయలక్ష్మి, కల్పన, మాధవి, పద్మజ, కళ్యాణి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ 57వ డివిజన్‌లో పలు అభివద్ధి పనులకు ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారిగా 57వ డివిజన్‌లోని అశోకా కాలనీకి వచ్చిన సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి కాలనీ అభివృద్ధి కమిటీ, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అశోక కాలనీలో రూ.50లక్షల అభివద్ధి నిధులతో సీసీ రోడ్లు, విద్యానగర్‌లో రూ.5లక్షల అభివద్ధి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. సమ్మయ్య నగర్‌లో రూ.7లక్షల అభివద్ధి నిధులతో కల్వర్ట్ నిర్మాణానికి శంకుశ్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో నల్ల స్వరూపా రాణి సుధాకర్‌రెడ్డి, బంక సరళ యాదవ్, బంక సంపత్ యాదవ్, బంక సతీష్ యాదవ్, నాయిని లాక్ష్మా రెడ్డి మానుపాటి శ్రీనివాస్, అశోక కాలని డెవలప్మెంట్ కమిటీ అద్యక్షుడు సోమేశ్వర్ రావు, అశోక కాలని దేవాలయ కమిటీ అద్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అద్యక్షుడు రాజిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఈ. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

51వ డివిజన్‌లో : హన్మకొండ 51వ డివిజన్ బికే రెడ్డి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వాటర్ ట్యాంక్ నుండి బికే రెడ్డి కాలనీ వరకు రూ.40లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంటేస్టేడ్ కార్పొరేటర్లు నాయిని లక్ష్మా రెడ్డి, తౌటి రెడ్డి రవీందర్‌రెడ్డి , వినయ్ రెడ్డి, మానుపాటి శ్రీనివాస్, జాఫర్, అఫ్జల్, పాపిరెడ్డి, సంపత్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రావు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకంలో జీరో విద్యుత్ బిల్లుల

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలులో గత నెల 27 న అమలు చేసిన గహజ్యోతి పథకంలో భాగంగా విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులను అందజేశారు. శాయంపేట ఎన్పీడీసీఎల్ ఏఈ రాజకుమార్, లైన్మెన్ సంతోష్, జేఎల్ఎం విష్ణు ఆదివారం ఇంటింటికి వెళ్లి విద్యుత్ రీడింగ్ తీశారు. 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లులను అందజేశారు. పథకం అమలులో భాగంగా జీరో బిల్లులు తీసుకున్న వినియోగదారులు హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



జలేశ్వరస్వామి దేవాలయ ప్రతిష్ట మహొత్సవం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కాకాజీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ జలేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం బ్రాహ్మణుల వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రముఖ అర్చకులు జగన్మోహన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తవ్వకాలలో జలంలో శివలింగం లభించడంతో కాలనీవాసులంతా కలసి శివుడికి జలేశ్వర స్వామిగా నామకరణం చేసి సుమారు కోటి రూపాయల ఖర్చుతో దేవాలయ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు పెండ్యాల సురేందర్ రెడ్డి, మట్ట కార్తీక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్న తిరుపతిరెడ్డి, సంయుక్త కార్యదర్శి వెన్నపురెడ్డి నరసింహారెడ్డి, మోత్కూరి ఉదయ్ కిరణ్, కోశాధికారి యానాల వెంకట్ రెడ్డి, ప్రచార కార్యదర్శి భూక్య ప్రతాప్,చీకటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్యాలయంలో 6న జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు మాత్రమే ఈ నెల 6న వరంగల్ ములుగు రోడ్, ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్ వద్ద జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమ కొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య తెలిపారు. గూగుల్ పే హనుమకొండ, వరంగల్ కంపనీలో(40) ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేలా నిర్వహించనున్నట్టు తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుండి 25 సంవత్సరాలు ఉండాలని, నిరుద్యోగ యువకులే అర్హులని తెలిపారు. అర్హత ఆసక్తి గల యువకులు మాత్రమే విద్యార్హతల సరిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాది కల్పన కార్యలయం, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ ములుగు రోడ్ వరంగల్ నందు ఉదయం 11.00. లకు 6నాడు జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు నెం. 9848895937 లో సంప్రదించాలని డీఈఓ తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-హనంకొండ చౌరస్తా

శివానందగురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు రోడ్డులో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ మాట్లాడుతూ శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 15 మంది ప్రముఖ వైద్యులు పాల్గొని రోగులను పరిశీలించి తగిన సూచనలతో పాటు మందులు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ట్రస్టీ బి.సాయినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మాటేటి రాజమౌళి అనారోగ్యంతో మతి చెందగా చేనేత సంఘం మండల అధ్యక్షుడు గాదె శంకరయ్య ఆదివారం మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాసి కంటి రమేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రభుత్వ మెటర్నటీ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పని సరిగా 0-5లోపు పిల్లకు పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యం నుండి కాపాడి ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, మెటర్నరీ హాస్పటల్ సూపర్ డెంట్ విజయ లక్ష్మి, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీలో : హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, రెడ్‌క్రాస్ శాశ్వత సభ్యులు సిరిసిల్ల రాజయ్య పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ హోదాలో మొదటి సారిగా రెడ్‌క్రాస్ సొసైటీకి వచ్చిన సందర్భంగా పాలకవర్గం శాలువా, మెమెంటోతో సత్కరించారు.

శాయంపేట : పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని మాందారిపేట బస్సు స్టేజ్ వద్ద వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన పల్స్ పోలియో బూత్ ను ఆదివారం ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ పాల్గొని ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, నిమ్మల రమేష్, బిక్షపతి, తిరుపతి, రజనీకాంత్, పైడి, శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంతో పాటు హౌజుబుజుర్గు గ్రామంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్‌గౌడ్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన, సూపర్ వైజర్ నర్మదా, ఎఎన్ఎం లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని కౌకొండ గ్రామంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో పోలియో చుక్కల కార్యక్రమాన్నిఎంపీటీసీ మేకల సతీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, కరోబార్ శంకర్, అంగన్వాడి టీచర్ కమ్రూన్, శ్రీలత, ఆశ వర్కర్లు ఇనుగుల లలిత పాల్గొన్నారు.

ప్రజల కలలను సాకారం చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-పరకాల

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేద ప్రజలకు 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తానని ఇచ్చిన హామీలను 100 రోజుల్లోనే ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్‌రెడ్డి గహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత కరెంటును అందించడం గర్వించ దగ్గ విషయమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మల్లారెడ్డిపల్లె వీధిలో కరెంటు అధికారులు, సిబ్బందితో కలిసి గహ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీరో బిల్లును అందజేశారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సైతం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కొయ్యడ శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి ,దేవేందర్ గౌడ్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, రాజేశ్వరరావు, మల్లారెడ్డి, సుమన్, చంద్రమౌళి, రూపాచందర్, బొబ్బిలి, విద్యుత్ శాఖ అధికారులు డీఈ, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పల్స్ పోలియోను ప్రారంభించిన రేవూరి

ఐదేండ్లు లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారులు డిఎంహెచ్ఓ సాంబశివరావు, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల, నడికూడ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో రేవూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.

సంక్షేమ హాస్టళ్లలోని సమస్యలు పరిష్కరించాలి

వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

నవతెలంగాణ- హన్మకొండ

జిల్లాలో సమస్యల వలయంలో బీసీ సంక్షేమ హాస్టళ్లు కొట్టు మిట్టాడుతున్నాయని వెంటనే సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సంక్షేమ బిహాస్టల్ సమస్యలు- భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా హాస్టల్లో రికార్డ్ సరిగా మెయిన్ టెన్ చేయడం.. లేదని వసతి గహంలో బియ్యం, కూరగాయలు, గ్రాసరి మరియు ఆదివారం చికెన్ అన్నింటిలో విద్యార్థుల సంఖ్య కంటే అదనపు సంఖ్యను రిజిస్టర్లో మాన్యువల్ గా రాసుకుంటూ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర విచారణ చేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ అధికారులను సస్పెండ్ చేసి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే వామపక్ష విద్యార్థి సంఘాల



ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో (పీడీఎస్‌యూ) రంజిత్ (ఏఐఎస్ఎఫ్) వేల్పుల చరణ్ రవితేజ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగలి వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్,ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నరసింహారావు(యు ఎస్ ఎఫ్ ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహిస్తున్న బీజేపీ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

బీకేఎంయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ

సిద్ధాంతం, క్రమశిక్షణ గల పార్టీ అని, హిందువుల పరిరక్షణ మా ధ్యేయమని చెప్పే బీజేపీ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించడమే ధ్యేయంగా పెట్టుకున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. హనుమకొండ బాల సముద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో రెండ్రోజుల పాటు జరుగనున్న వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయు) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశాలలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో పాటు బీకేఎంయు జాతీయ కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీకేఎంయు పతాకాన్ని సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి



ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బీకేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల మల్లేష్, జాతీయ కార్యదర్శి ఆవుల శేఖర్, జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, నాయకులు ఆదరి శ్రీనివాస్, మద్దెల ఎల్లేష్ , తాటి వెంకటేశ్వర్లు, కొయ్యడ సజన్, కుమార్, సి హెచ్ వెంకన్న, బికేఎంయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంచాల తిరుపతి, కర్రే లక్ష్మణ్, మునగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దామేశ్వర ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం

నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో శ్రీ దామేశ్వర ఆలయ ప్రతిష్టాపన మహొత్సవం శ్రీ శ్రీ కమలానంద భారతి పీఠాధిపతి ఆధ్వర్యంలో వేద పండితులు శివలింగ, ధ్వజస్తంభ, గణేష సుబ్రహ్మణ్య భవాని మాత నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలు మూడ్రోజులుగా కొనసాగుతున్నాయి. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ చందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి దంపతులు హాజరై పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిల్లా రమణారెడ్డి, గురజాల శ్రీరామ్ రెడ్డి, ముద్దసాని సహోదర రెడ్డి, రవీందర్ రెడ్డి, బీరం సుధాకర్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్ , మన్యం ప్రకాష్ రెడ్డి సబిరం పోశయ్య పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి సీపీఐ(ఎం) పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. సమ్మయ్య నగర్‌లో బ్రిడ్జి నిర్మించాలని, గుడిసెవాసులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కరెంట్ సౌకర్యం కల్పించాలని, గోపాల్‌పూర్‌లో భూ కబ్జాదారుల నుండి భూమిని రక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులుకందుకూరి విరాట్, వల్లెపు రాజు, లింగమూర్తి, అరుణ, ఐద్వా మండల కార్యదర్శి ఉమారాధిక, హర్ష, సరిత,ప్రజాసంఘాల నాయకులు చారి, లాలు, శేఖర్, దావత్ రమేష్ పాల్గొన్నారు.

టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికై తొలిసారిగా హనుమకొండ జిల్లాకు విచ్చేసిన టిజిఓ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు కి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ లోని టి జి ఓ భవన్ లో ఘన స్వాగతం పలికి, శాలువా కప్పి పూల మొక్క అందించి ఘనంగా సత్కరించారు. ఈ ఆత్మీయ అభినందన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వరంగల్ జిల్లాకు ఎంతటి ప్రాధాన్యత ఉందో అలాగే వరంగల్ జిల్లా టిజిఓకు రాష్ట్రస్థాయిలో అంతటి ప్రాధాన్యతను కల్పించిన నేతగా జగన్మోహన్ రావుకు గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్, వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జాతీయస్థాయి ఓపెన్ టు ఆల్ మెన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని వరంగల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎం. రవీంద్రనాథ్ తెలిపారు. ఓపెన్ టు ఆల్ మెన్ విభాగంలో నిర్వహించనున్న టెన్నిస్ పోటీలలో 10 రాష్ట్రాల నుండి 70 సింగిల్స్ జట్లు, 33 డబుల్స్ విభాగంలో క్రీడాకారులు పాల్గొననున్నరని ఆయన తెలిపారు. ఈనెల 8 వరకు నాకౌట్ పద్ధతిన పోటీలు కొనసాగుతాయని అన్నారు. ఇందులో గెలిచిన క్రీడాకారులకు లక్ష పారితోషకాన్ని అందించ నున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో పాల్గొని క్రీడాకారులకు భోజన వసతి తోపాటు అన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కే ఆర్. రామన్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. ప్రభాకర్ రావు, కార్యదర్శి ఏవి. ఎల్లమూరుగు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, వరంగాల్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం. రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బి. కన్నా రెడ్డి, వరంగల్ క్లబ్ సభ్యులు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



అంటు వ్యాధులను తట్టుకునే విత్తనాలను వినియోగించాలి

నవతెలంగాణ-శాయంపేట

పంటలకు సోకే అన్ని రకాల అంటు వ్యాధులను తట్టుకునే విత్తనాలను రైతులు వినియోగించాలని ఈశ అగ్రి సీడ్స్ తెలంగాణ రీజినల్ మేనేజర్ ఎన్. నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో ఈశ అగ్రిసీడ్తో పండించిన పంట క్షేత్రాన్ని రైతులకు క్షేత ప్రదర్శన చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈశ 5186 రకం మిర్చి తోటలో ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నట్లు తెలిపారు. ఈ రకం విత్తనాలు అన్ని రకాల అంటూ వ్యాధులను తట్టుకొని నిలబడుతున్నట్లు తెలిపారు. తక్కువ లాభాలతో అధిక లాభాలను గడించవచ్చన్నారు. కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్, పెస్టిసైడ్ యజమాని అమ్మ జగన్, కంపెనీ ప్రతినిధులు కొమురయ్య స్వామి, నర్సరీ ప్రతినిధి సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ధర్మసాగర్

మండలంలోని నారాయణగిరి గ్రామానికి చెందిన ఆడబిడ్డలకు పెళ్లి కానుకగా ఎన్ఆర్ఐ రాంరెడ్డి రూ.5వేల చొప్పున గ్రామానికి చెందిన గొట్టిముక్కుల కుమార్- సుగుణ దంపతుల కూతురు సంధ్య వివాహానికి, మండల రాజు- రాధిక దంపతుల కూతురు కావ్య వివాహాలకు చెరో రూ. 5వేల చొప్పున ఇద్దరికి అందజేశారు. అదే గ్రామానికి చెందిన వక్కల యాదగిరి కంటి ఆపరేషన్ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు ఆదివారం రామన్న యువసేన సభ్యులు వారికి డబ్బులను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, కడియం యువసేన అధ్యక్షుడు గంటే కష్ణ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ వక్కల కరుణాకర్,మాజీ ఉపసర్పంచ్ మడికంటి వెంకన్న ,కుందేళ్ళ వెంకటేష్ ,వక్కల వీరన్న, వక్కల శ్రీనివాస్, దుస్స లక్ష్మయ్య, గూడూరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లె గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-07లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు సర్వేశం, సత్యనారాయణ, పాష, లక్ష్మీ నరసయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, డేనియల్ లను పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దిలీప్, వేణు, రాజ్ కుమార్, హుస్సేన్, సంతోష్, మధు, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
జనగామ
సోమవారం | మార్చి 04, 2024 | www.navatelangana.com

వృద్ధాశ్రమంలో సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలినియం ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో ఎక్కలదేవి వెంకటేశ్వర్లు తండ్రి ఎక్కలదేవి యాదగిరి పదో వర్ధంతి సందర్భంగా స్థానిక వీవర్స్ కాలనీ, జనగామ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమాల్లో పది వేల రూపాయలు విలువైన సామాగ్రిని ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎక్కలదేవి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దలైలామా సూక్తులని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ శ్రీరాం శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి గాదె వెంకటేశ్వర్లు, బొంతపల్లి నాగరాజు, కామిని సమ్మయ్య, కుందారం లక్ష్మణ, ఆశ్రమ నిర్వాహకులు రవీందర్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో సిబ్బందికి ఆహారం వితరణ



నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమ నిర్వాహకులకు మధ్యాహ్న భోజనం, పులిహోర ఆబాద్ క్లబ్ తరుపున 160 మందికి వితరణ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంతో పాటు పట్టణంలోని అన్ని కేంద్రాలవద్ద ఉన్న వారికి అందజేశారు. ఆబాద్ క్లబ్ సభ్యుడు, అక్షయ హోటల్ యజమాని సౌజన్యంతో ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షులు భాష్యం రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, ప్రవీణ్, సురేష్, సతీశ్, ఆరోగ్య శాఖ అధికారి రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

బాలయేసు వార్షికోత్సవానికి సర్వం సిద్ధం

- హాజరుకానున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలో గల బాలయేసు ఇంగ్లీష్ మీడియం 23వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు నిర్వహించబోయే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నేడు ఎమ్మెల్యే మామిడాల యశస్విని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తయారు చేసిన 36 రకాల ప్రయోగాలను పరిశీలించి వాటి ఉపయోగాలను తెలుసుకుంటారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులు భారత దేశంలో గల అతిపెద్ద 30 కంపెనీల ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీలపై వివరణను అతిథులకు వివరిస్తారు. అనంతరం ప్రైమరీ విద్యార్థులు తయారుచేసిన 42 ప్రాథమిక అంశాలను చిన్నారులు వివరిస్తారు. ఈ కార్యక్రమానికి బాలయేసు యాజమాన్యం సర్వం సిద్ధం చేసినట్లు కరస్పాంటెండెంట్ బ్రదర్ జేసురాజు తెలిపారు. అంతేకాకుండా కార్యక్రమానికి హనుమాన్ల ఝాన్సీ రెడ్డితో పాటు ఫాదర్ థామ్సన్ కిరణ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని, విద్యార్థినిల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



శివాచార్యులు సాధు క్రాంతి కుమార్‌కు...

పురోహిత వైభవ చక్రవర్తి అవార్డు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన సాధు క్రాంతి కుమార్ శివాచార్యులు స్థానిక రామలింగేశ్వర దేవాలయం అర్చకుడిగా, మరోవైపు పురోహితుడిగా, అర్చక పురోహిత సంఘంలో సభ్యుడిగా ఉంటూ, పురోహితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న క్రమంలో అరుదైన గుర్తింపు పొందారు. కాగా ఆదివారం సువర్ణ ఘంట కంకణ సన్మానం, పురోహిత వైభవ చక్రవర్తి అవార్డు, గోల్డ్ మెడల్ అందుకున్నారు. గ్రామస్థులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.



కరాటే పోటీల్లో పాలకుర్తి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రస్థాయి కరాటే పోటీలు పాలకుర్తి విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించారని న్యూ స్టార్ చైనీస్ కుంగ్ ఫూ కరాటే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్ తెలిపారు. ఆదివారం కరాటే మాస్టర్ దేవేందర్ మాట్లాడుతూ కియో జపాన్ ఫోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ ఎండి అన్వర్ భాష నేతృత్వంలో వరంగల్ జనత కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ఇన్విటేషనల్ కుంగ్ ఫూ కరాటేఛాంపియన్ షిప్ 2024 పోటీల్లో న్యూ స్టార్ చైనీస్ కుంగ్‌ఫూ పాలకుర్తి బ్రాంచ్ విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను కనబరిచారని తెలిపారు. 12, 14 సంవత్సరాలలోపు విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాలకుర్తి కీర్తిని చాటారని తెలిపారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో వల్లపు సాత్విక్, గుగ్గిళ్ళ రిషి కుమార్‌లు గోల్డ్ మెడల్‌ను, గుగ్గిళ్ళ ప్రభంజన్ కుమార్, కమ్మగాని శ్రేయలు సిల్వర్ మెడల్‌ను, పెండ్యాల మెగా దీక్షిత్, శివరాత్రి హర్షిత్ తేజ్ బ్రాంజ్ మెడల్ సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ ఎండి సలీం పాషా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ రమేష్, దన్‌రాజ్, నాగ మహేష్, విశ్వనాథ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



బాల సంస్కార్ కేంద్రాన్ని సందర్శించిన సోమేశ్వరరావు

నవతెలంగాణ-కొడకండ్ల

జిల్లావ్యాప్తంగా బాల సంస్కార్ కేంద్రాలను విస్తరింప చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఆదివారం మండలంలోని ఉన్న బాల సంస్కార్ కేంద్రాన్ని గ్లోబల్ ఫౌండేషన్ జిల్లా ఇన్చార్జి కూరు సోమేశ్వరరావు సందర్శించారు. ఈ కేంద్రాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల సమస్యలపైన అధ్యయనం చేయడం జరుగుతుందని తెలిపారు.



ఎస్ఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రాజేందర్‌ను ఆదివారం బీఆర్ఎస్ నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రంగు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్, ఉడుత వెంకటనారాయణ, వెన్నం మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంబయ్యను కలిసిన ఎంపీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి దొమ్మాటి సాంబయ్యను సంస్కృతిక సేవ రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపీటీసీ డాక్టర్ గుగిల్లనర్సయ్య మర్యాదపూరకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం : ఎమ్మెల్యే







నవతెలంగాణ-పాలకుర్తి

పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పోలియో నివారణ కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాచా నిర్మాణం కోసం పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. మండలంలో నిర్వహించిన చుక్కల మందు కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. గ్రామాల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు చుక్కల మందు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధీర్, పల్స్ పోలియో ప్రోగ్రాం అధికారి రవీందర్, వైద్యాధికారులు రవి రాథోడ్, స్ఫూర్తి స్పందన, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, సిహెచ్ఓ రమాదేవి, పిహెచ్ఎన్ డెబోరా, హెల్త్ సూపర్వైజర్ చందర్, హెల్త్ అసిస్టెంట్ రాపోలు వేణు కుమార్, ఏఎన్ఎం స్రవంతి, నాయకులు సలేంద్ర సంపత్, బండిపెల్లి మనమ్మ, పెనుగొండ రమేష్ గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

పోలియో రహిత సమాజ నిర్మాణంలో మేము సైతం ముందుంటామని లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వరరావు అన్నారు. ఆదివారం నిర్వహించిన పోలియోచుక్కల కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ రాపాక విజయ్, లైన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి కార్యదర్శి గజ్జి సంతోష్, కోశాధికారి జోడు యాకన్న, లయన్స్ క్లబ్ బాధ్యులు అబ్బాస్ అలీ, రాపాక రమేష్, పన్నీరు సారంగపాణి, డాక్టర్ చిదురాల మహేందర్, నంగునూరి రవీందర్, కూరపాటి సుదర్శన్, దేవసాని కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత జిల్లాగా మార్చుదాం : కలెక్టర్ రిజ్వాన్ భాషా

స్టేషన్‌ఘనపూర్ : పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ఆదివారం నియోజకవర్గం కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో తన కుమారుడు అర్హాన్ ఫాజ్‌కు ఆయన సతీమణి డాక్టర్ అఫ్రీన్‌తో కలిసి మొదటిసారిగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను పోలియోరహిత జిల్లాగా మార్చుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పక్కా ప్రణాళికతో వైద్య సిబ్బందికి తగు సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన పాప నుండి ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ విధిగా బాధ్యతయుతంగా ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలన్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు. అందరూ బాధ్యతాయుతంగా ఐదేండ్ల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఎంహెచ్ఓ సుధీర్ కుమార్, డాక్టర్ జనార్ధన్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి కృషి : ఎంపీపీ జయశ్రీ

లింగాలఘనపురం : పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. మండల పరిధిలో మొత్తం 4680 మంది చిన్నారులు ఉండగా 21 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్ రాజు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సమూలంగా నిర్మూలించాలి : అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ : సమాజంలో పోలియోను సమూలంగా నిర్మూలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఆదివారం జనగామ పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపుగల బాలబాలికలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ చుక్కల ద్వారా పోలియోను నివారించవచ్చు అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఏఎన్ఎం ఆశ వర్కర్లను వారు సన్మానించారు.





పల్స్ పోలియో విజయవంతం

కొడకండ్ల : మండలంలోని 21 గ్రామపంచాయతీ పరిధిలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ గిరిజన తండాల్లో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఎంపీటీసీ విజయలక్ష్మి అమరేందర్ రెడ్డి ప్రారంభించారు. మండలంలో సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 2632 మంది పిల్లలను గుర్తించగా 2485 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్ల వైద్యాధికారి హరికృష్ణ తెలిపారు. విజయవంతానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులకు, వైద్య సిబ్బందిని అభినందించారు.

సర్వమతాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

సర్వమతాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కోతులబాద్ శివారు కాషగూడెంలో మహమ్మద్ సలీం సహకారంతో నిర్మాణం చేసిన నూతన మసీదును ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో మసీదు నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహమ్మద్ సలీం పట్టుదల అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ముస్లిం మైనార్టీలు అభివృద్ధి చెందారని తెలిపారు. మైనార్టీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. కాషగూడెంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, మౌలిక సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతానని, మజీదుకు విద్యుత్ సౌకర్యంతో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని, రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపడతామని, కబరస్థాన్ అభివృద్ధికి నిధులు కేటాయిస్తానన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గ్రామస్తులతో పాటు ముస్లిం మైనార్టీ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రటరీ బొబ్బల రమణారెడ్డి, మజీద్ మోరి సాబ్ అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ సలాం, మజీద్ నాయకులు షేక్ నన్నే సాబ్, షేక్ ఖాసిం, షేక్ హుస్సేన్, షేక్ మదర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కోతులాబాద్ గ్రామాధ్యక్షుడు వల్లాల కుమారస్వామి, నాయకులు వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, మల్లారెడ్డి, కేదారి, గణేష్. పంచాయతీ కార్యదర్శి చిట్యాల మంజుల తదితరులు పాల్గొన్నారు.





జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం కందికొండ స్టేజి ఓ ఫంక్షన్ హాల్లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) 2024 డైరీ ఆవిష్కరణకు రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం, ఇండ్లు నిర్మించి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. దానికంటే ముందు రాష్ట్ర సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చిస్తామన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఐజేయు జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని నియమించడం పట్ల ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తర్ పాషా, టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొరవి మండల అధ్యక్షులు పూర్ణ, జిల్లా నాయకులు బేతమల్ల సహదేవ్, సురేష్, జర్నలిస్టు లు బోడ శ్రీను, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

ముళ్లకంపలతో నిండిన తారు రోడ్లు..!

- పట్టించుకోని అధికారులు - ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోనీ పలు గ్రామాలలో తారు రోడ్లన్నీ ముళ్లకంప్పలతో నిండి ఉన్నాయి. దీంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. మరిపెడ శివాలయం నుండి గిరిపురం వరకు నాలుగు కిలో మీటర్లు, అట్లాగే గిరిపురం స్టేజి నుండి ఆనేపురం స్టేజి వరకు 7 కిలోమీటర్లు, రాంపురం నుండి గిరిపురం గ్రామం వరకు 9 కిలోమీటర్లు తారు రోడ్లు ముళ్లకంచెలతో దర్శనమిస్తున్నాయి. ఎల్లంపేట చెరువు కట్టపై ఇరువైపులా పొదలు అల్లుకొని ఉండడంతో ఇటీవల కాలంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం. మరీ ముఖ్యంగా గిరిపురం నుండి ఆనేపురం మధ్యలో చెరువు కట్టలపై ముళ్లకంచేలు రోడ్డుపైకి వేపుగా పెరగడంతో రాత్రి వేళల్లో ప్రయాణినించే వాహనదారులకు ఇబ్బంది కరంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

చెరువు కట్టపై కంప్పను తొలగించాలి : పి.రంగయ్య (గిరిపురం)

గిరిపురం చెరువు కట్టపై ముళ్లకంచలు వేపుగా పెరిగాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామానికి చెందిన పెద్ద బోయిన రంగయ్య తెలిపారు. అట్లాగే గిరిపురం నుండి మరిపెడ శివాలయం వరకు పలు మూలమలుపులలో ముళ్లకంచెలు ఉన్నట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి వాటిని తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.



ముళ్ళ కంచెలను తొలగించాలి : ముత్తి లింగయ్య (వెంకంపాడు)

వెంకంపాడు నుండి చింతల గడ్డ వరకు రోడ్లకు ఇరువైపులుగా ఉన్న ముళ్ల కంచెలను తొలగించాలని ఆప్రాంతానికి చెందిన తప్పెట్ల ముత్తిలింగయ్య అధికారులను కోరారు. అంతేగాక వెంకంపాడు నుండి చింతల గడ్డ తండా వెళ్లే తారు రోడ్డు అతుకుల బొంతగా ఉందని దానికి కొత్త తారురోడ్డు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మరమ్మతులు చేపడతాం : బి.శ్యామ్ సింగ్, డిఈఈ

తారు రోడ్లపై ఉన్న ముళ్ళకంపను తొలగిస్తామని దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు రోడ్డు భవనాల శాఖ డీఈఈ శ్యామ్ సింగ్ తెలిపారు. పలు గ్రామాల నుండి మాకు సమాచారం అందుతుందని వాటిని తొలగించడానికిపై అధికారుల అనుమతి తీసుకొని మరమ్మతులు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-దెస్క్

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జయ్యారం గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు వేశారు. గుండంరాజుపల్లి గ్రామంలో జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పల్స్ పోలియో చుక్కలు వేశారు. మండల వ్యా ప్తంగా 0-5 సంవత్సరాలలోపు పిల్లలు 764 మందికి 718 మంది పిల్లలకు వేసామని ఉగ్గంపల్లి మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలియో చుక్కలు వేయని పిల్లలకు నేడు, రేపు ఇళ్లల్లోకివెళ్లి వేస్తామన్నారు.

అక్రమ వ్యాపారస్తులకు సహకరిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

- జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల మల్లయ్య

నవతెలంగాణ-దెస్క్

అధికారుల సహకారంతోనే ఇసుక అక్రమ వ్యాపారస్తులు లాభాలు గడిస్తున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల మల్లయ్య ఆరోపించారు. ఆదివారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం ఇసుక కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇసుక ట్రాక్టర్ల ఓనర్లు అధికారులకు మధ్య ఒప్పందం కుదుర్చుకొని ఇసుక దందా నడిపిస్తున్నారన్నారు. తలాపున ఇసుక పెట్టుకొని సామాన్యులు ఇంటి నిర్మాణం కోసం సుమారుగా 5 నుండి 6వేలు చెల్లిస్తేనే ఇసుక దొరికే పరిస్థితి ఏర్పడిందన్నారు. అక్రమ వ్యాపారస్తులకు సహకరిస్తే అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్లో ఆదివారం 2004-05 పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు మారంరాజు నారాయణరావు,ప్రస్తుత హెచ్ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ వృత్తిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందన్నారు. అనంతరం పూర్వ, ప్రస్తుత హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, పుష్పలీల, సూర్యప్రకాష్, బండి లక్ష్మణ్, బండారు మధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలగలబోయిన అనీల్, కోడి సురేష్, ఎండీ.జానీ, మర్రిపెల్లి లెనిన్, బొమ్మరబోయిన సతీష్, చిలుముల మహేష్, నాగెల్లి రంజిత్, కీర్తి నవీన్, ఎండీ.అమీర్, నర్మద, కల్పన, మమత, రజిత, శ్రీలత, సరిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మెసెంజర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వినతి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణలోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మెసెంజర్ల రాష్ట్ర బాధ్యులు బానోతు భిక్షపతి కేసముద్రం మండల కేంద్రంలో పర్యటిస్తున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్‌కు వినతి పత్రం అందచేశారు. మెసెంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలైన సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్సీలో పని చేస్తూ చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదిస్తున్న మెసెంజర్లకు వేతన సవరణలో న్యాయం చేయాలని సీఎందృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మెసెంజర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని, వారి సర్వీస్‌ను గుర్తించి రెగ్యులరైజ్ చేయుటకు సీఎంకి విన్నవిస్తామని తెలిపారు.



రామాలయంలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ముత్యాలమ్మ రామాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపు కొరకు కష్టపడిన ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటానని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించిన ఏ ఒక్క పేద కుటుంబానికి ఇల్లు కట్టించలేదన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది ప్రతీ కార్యకర్తకు ఇందిరమ్మ ఇల్లు వస్తాయన్నారు. గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, బండారు దయాకర్, రాయపురం సాంబయ్య, పీసీసీ సభ్యులు దస్రు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ బండారు వెంకన్న, రావుల మురళి, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, మేట్టు రవిందర్, అరిగే విజేందర్, అడప రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, పరిపూర్ణ చారి, రమేష్, సుధాకర్, వసంత్ రావు, పాలేపక నాగరాజు, బాదావత్ సుమన్, ఏలెందర్, నరేశ్, కుమార్, వీరన్న, యాకూబ్, బట్టు మధు, పలుస రాకేష్, తండా వెంకన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.



హిమోఫిలియా వ్యాధితో ప్రిన్సి మృతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన బత్తుల నరేష్ కూతురు ప్రిన్సికి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని లిటిల్ స్టార్ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తూ అనంతరం మెరుగైన సౌకర్యం కోసం నీలోఫర్ ఆసుపత్రికి పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి ప్రిన్సి ఆదివారం మరణించగా అర్పనపల్లి గ్రామానికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అందరితోపాటు తను కూడా తన వంతు సహాయ సహకారాలు అందించామని అయినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కానీ చిన్నారి ఆరోగ్యం విషమించడం, పాప ప్రాణాలు కోల్పోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. సమ్మి గౌడ్ ప్రిన్సి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రిన్సి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గంధసిరి వెంకన్న, గందసిరి స్వరూప సోమన్న, మాజీ ఉపసర్పంచ్ గంధసిరి రాజేష్, మోడెం రాజు, గంధం భరత్, గంధసిరి యాకన్న, కందాల రమేష్, చీర వెంకన్న, సిహెచ్ కుమార్, లింగాల యాదగిరి, ఎస్కే ఖాదర్, గంధం శీను, వి.శ్రావణ్, వి.కృష్ణ, కందాల శ్రీకాంత్, ఎస్కే షకిల్ పాషా, ఇ.మధుకర్, అమరాజు శ్రీను, కంచ శ్రీను, కుమారస్వామి, గుండెబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 4 నుండి 16 వరకు మహబూబాబాద్ కోర్టులో జరిగే లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.గొడవలు వద్దు రాజీలు ముద్దు అని, వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయని, ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయాని పేర్కొన్నారు. రాజీ పడదగు కేసులు లోకదాలత్‌లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఘటనపై ఆర్డిఓ విచారణ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గుండాల మురళీధర్ జన్మదిన వేడుకలు శనివారం విధులు నిర్వహించాల్సిన సమయంలో వేడుకలు జరుపుకోవడం, డీజే సౌండ్ బాక్సులు ఏర్పాటు చేయడం, బిర్యానీలు పెట్టడం వివాదాస్పదంగా మారాయి. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ తొర్రూరు ఆర్డీవో జి నరసింహారావును విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆర్డిఓ నరసింహారావు విచారణ చేపట్టారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడిచెర్ల గ్రామానికి చెందిన కొలువుల భాగ్యలక్ష్మి (38) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆమె తన ఇంట్లో ఆర్థిక పరిస్థితితో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నందున పిల్లల భవిష్యత్తు ఏమైపోతుందా అని జీవితం పై విరక్తి చెంది మనస్థాపంతో జనవరి నెల 22న గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ ఆదివారం రోహిణి హాస్పిటల్ హనుమకొండలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు, దీనిపై ఎస్ఐ లింగాల ఘనపూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

పోలియోను నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే






నవతెలంగాణ-మహబూబాబాద్

పోలియోరహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హాస్పటల్‌లో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావుతోపాటు డాక్టర్ మురళి నాయక్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు రాంశెట్టి వీరేందర్, 14వవార్డ్ కౌన్సిలర్ పోతురాజు, నాయకులు, సుదర్శన్, ఆవుల సతీష్, గోనె, శ్యామ్, చరణ్, సలీం, పిల్లి కృష్ణ పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రాల్లో పోలియో చుక్కలు వేశారు. కేసముద్రం మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్, డాక్టర్లు, ఏఎన్ఎంలు అంగన్వాడీలు పాల్గొన్నారు.

మరిపెడ : మండలంలోని తండా ధర్మారం గ్రామంలో మరిపెడ ఎంపీపీ అరుణ రాంబాబు పల్స్ పోలియో కార్యక్రమన్ని ప్రారంభించారు. ఆదివారం జరిగిన పల్స్ పోలియో చుక్కలు ఎంపీపీ అతిథిగా పాల్గొని జీరో నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు మాట్లాడుతూ చిన్నపిల్లలకు పోలియో రాకుండా పోలియో చుక్కల వేయడం జరుగుతుందని, పిల్లలందరికీ వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల,ఆశ,ఆరోగ్యకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండలంలోని ఉప్పలపాడు, గౌరారం, బాలాజీపేట సెంటర్లో పల్స్ పోలియో బూత్‌లను డిఎంహెచ్ఓ అంబరీష పరిశీలించారు. మండలంలో పల్స్ పోలియో నిర్వహణకు 20 బూత్ సెంటర్లు, 1 మొబైల్ టీం ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 1532 చిన్నారులకు పల్స్ పోలియో వేయాల్సి ఉండగా మొబైల్ టీంతో సహా 1561 మంది చిన్నారులకు పల్స్ పోలియో వేయడం జరిగిందని వైద్యాధికారి సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చందు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ : ఐదు సంవత్సరాలలోపు ఉన్న చిన్న పిల్లలకు ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కోరారు. ఆదివారం తొరూరు పట్టణ కేంద్రంలో చిన్న పిల్లలకు పోలియో డ్రాప్స్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మీరు వేయించే రెండు పోలియో చుక్కలు మీ పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి వెలుగు దివ్వెలు అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 0-5 సమాచారాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, వారి నిండు ప్రాణాలకు రక్షణ కల్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. పోలియోచుక్కల కార్యక్రమం వంద శాతం నిర్వహించాలని వైద్యాధికారులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు.

గార్ల : 5 ఏండ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. జాతీయ పోలియో చుక్కల దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయాల్సిన బాధ్యత వైద్య అధికారులు, సిబ్బందిపై ఉందని, వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని చెప్పారు. మొత్తం 3008 మంది చిన్నారులకు 30 బూత్‌ల ద్వారా 2878 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని తెలిపారు. ఈ నెల 4,5 తేదీల్లో స్పెషల్ డ్రైవ్ ద్వారా ఇంటింటికి వెళ్లి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామని నోడల్ వైద్య అధికారి రాజ్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, ఎంపీపీ బట్టు నాగరాజు, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ డియంహెచ్‌వో అంబరిషా, డబ్ల్యూహెచ్‌వో రాష్ట్ర పరిశీలన అధికారి శ్రీకాంత్, ఎంపిడివో మంగమ్మ ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి రాజ్ కుమార్ జాదవ్, బి.రవి కుమార్, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఎస్సై జీనత్ కుమార్, పంచాయితీ కార్యదర్శి కుమార్ స్వామి, ఏఎన్ఎం, ఆశాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




లాలూతండాలో త్రాగునీటి ఇబ్బందులు..?

- రెండు నెలలుగా అందని మిషన్ భగీరథ నీరు
- అవస్థలు పడుతున్న గిరిజనులు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని లాలు తండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్ల తండా, రామ్ తండా, వీరారెడ్డిపల్లి, మాస్కుంటతండా, ఏడుగుడిసెలతండాలో త్రాగునీటికి అప్పుడే కరువొచ్చింది. స్థానిక గిరిజనులు దాదాపు రెండు నెలల రోజులుగా తాగునీటి కోసం నానా అవస్థలు పడుతూ నీటి కోసం వ్యవసాయ బావుల వద్దకు పరుగులు పెడుతున్నారు. ఇంట్లో నీటి అవసరాలకు, స్నానాలకు దూరంగా ఉన్న బావులే దిక్కు అవుతున్నాయి. కాగాతండాకు మిషన్ భగీరథ త్రాగు నీరు కోసం రూప్లతండాలో 80,000 లీటర్ల సంపు ఏర్పాటు చేసిన చుట్టం చూపు లెక్క అప్పుడప్పుడు సంపులోకి నీరు రావడంతో త్రాగడానికి నీరు అందడంలేదని స్థానిక నల్లా, బావి తమ దాహార్తిని తీర్చుతుందని వాపోయారు. కాని బావిపై ఉన్న విద్యుత్ ట్రాన్సుర్మర్ పలుమార్లు కాలిపోవడంతో తాగునీటికి తిప్పలు తప్పడంలేదని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ ఏఈ రాజేందర్, అధికారులకు సమాచారం ఇచ్చినా వారు పట్టించుకోకపో వడంతో ఆదివారం **'నవతెలంగాణ'** విలేకరితో తండాల వాసులు తమ సమస్యలను వివరించారు. ప్రత్యేకాధికారులు వెంటనే స్పందించి తమ దాహార్తిని తీర్చాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా తమకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దూరంగా వెళ్లి బిందులతో నీరు తెచ్చుకోవడం తమ వల్ల కావడంలేదని వృద్ధులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బావులపై ట్రాన్సుర్మర్‌ను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ నీరు అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ బాగు చేస్తలేరు : భూక్య కౌసల్య, లాలుతండా



వారం రోజుల కిందట నల్లా, బావి మీద ఉన్న విద్యుత్ ట్రాన్సుర్మర్ రెండు, మూడు రోజులకు కాలిపోవడంతో కరంటోళ్లకు చెప్పినా పట్టించుకోవడంలేదు. చాలా ఇబ్బందిపడుతూ దూరంగా ఉన్న బావుల నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాం. అధికారులు వెంటనే ట్రాన్సుర్మర్ బాగుచేసి నీరందించాలన్నారు.

నీళ్ల కోసం ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు : జరుపుల సీతారాం, రాము తండా



మాకు రెండు నెలల నుండి మిషన్ భగీరథ నీరు వస్తలేదు. బాగు చేస్తలేరు. తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం బావుల కాడికి పోయి తెచ్చుకోలేకపోతున్నాం. అధికారులు మాకు తాగేందుకు నీళ్ల వచ్చేలా చూడాలి.

పశువులు త్రాగడానికి నీళ్లు కరువాయ్యాయి : నునావత్ కములమ్మ, రూప్ల తండా

రెండు నెలల నుంచి త్రాగు నీరు రాక, పశువులు త్రాగడానికి నీరు లేక అవస్థలు పడుతున్నాం. మా ఇంటి పక్కన ఉన్న వ్యవసాయ బావి నుండి పశువులకు నీళ్లను పెడుతున్నాం.

అధికారులు పట్టించుకోవడం లేదు : మాజీ సర్పంచ్ జాటోత్ రామన్న, లాలు తండా



నేను సర్పంచ్‌గా ఉన్న కాలంలో నీటి సమస్య గురించి మా గిరిజనులు నాతో చెప్పేవారు. మిషన్ భగీరథ అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పెషల్ అధికారులు పట్టించుకుని మా నీటి సమస్యను తీర్చండి.

సమస్య పరిష్కరిస్తాం : మిషన్ భగీరథ ఏఈ రాజేందర్

మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి మరిపెడ పంపు హౌస్ నుండి సరియైన నీరు రాకపోవడంతో మండలంలోని రూప్లతండాలో నిర్మించిన మిషన్ భగీరథ సంపుకు నీటిని సరఫరా చేయలేక పోతున్నాం. డ్యాములలో నీళ్లు లేకపోవడం వలన భూగర్భ జలాలు ఎండిపోతున్నందున రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా నీటిని ప్రతి ఇంటికి చేర్చలేమని ప్రతి మండలానికి ఒక స్పెషల్ అధికారిని పెట్టి పాత బావులను, బోరింగ్ పంపులను పునర్ ప్రారంభం చేసే దిశలో ఉందని తెలిపారు.



సీహెచ్‌సీ ఆసుపత్రిలో వైద్యులను నియమించాలి

- సీపీఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-గార్ల

స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌ను వైద్య విధాన పరిషత్‌గా అప్ గ్రేడ్ చేసినప్పటికీ పూర్తి స్థాయి వైద్యులు లేరని తక్షణమే హాస్పిటల్‌లో పూర్తి స్థాయి వైద్యులను నియమించాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌లో పూర్తి స్థాయి వైద్య అధికారులు, సిబ్బందిని నియమించాలని కోరుతూ మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో సుమారుగాఉన్న నలభైవేల మంది ప్రజలకు వైద్యం అందించేందుకు 5 కోట్ల రూపాయల వ్యయంతో 30 పడకల ఆసుపత్రి నిర్మించి అధునాతన వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్ నిర్మించినప్పటికి పూర్తి స్థాయి వైద్యులు, సిబ్బంది లేక ప్రజలకు వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పూర్తి స్థాయి వైద్యులు ఉన్నప్పుడు 300 ఓపి నమోదు అయిందని, ప్రస్తుతం 50 మంది ఓపి కూడా ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదు కాకపోవడం చూస్తే ప్రభుత్వ వైద్యం ప్రజలకు దూరం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యను జిల్లా కలెక్టర్, వైద్య అధికారుల దృష్టికి తీసుక వెళ్ళి సిహెచ్‌సి హాస్పిటల్‌లో పూర్తి స్థాయి వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కనకయ్యను కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన ఇటికాల సోమయ్య (56) ఆదివారం గుండెపోటుతో మృతి చెందడంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేంకు ముత్తారం ఎంపీటీసీ దంపతులు బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్‌లు మృతదేహంపై పూలమాలవేసి నివాళులుఅర్పించి,మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మానస భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సోమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశాడని కొనియాడారు. మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అండగా ఉంటానని భరోసా ఇచ్చారని తెలిపారు.ఈకార్యక్రమంలో మల్లయ్య,చంద్రయ్య,రమేష్ పాల్గొన్నారు.

నిద్రపోతున్న 'నిఘా నేత్రాలు'..!?

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

నేర నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయి. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులకు సమానంగా పని చేస్తుందని తెలిపిన పోలీస్ అధికారులు వేల రూపాయలు ఖర్చు చేసి డివిజన్‌లోని పలు గ్రామాలలో దాతల సహాయంతో నిఘా కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి మరమ్మతులు పర్యవేక్షణ లేకపోవడంతో నిరప్రాయంగా వేలవేల బోతున్నాయి. తొర్రూర్ డివిజన్ కేంద్రం, మండలంలోని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఎంతో డబ్బులు ఖర్చు చేసి ఏర్పాటు చేశారు. ప్రస్తుతం డివిజన్ కేంద్రంలో కానీ గ్రామాల్లో కానీ కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. నేర నియంత్రణ కోసం పోలీస్ శాఖ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వహణ లేమితో నిద్రపోతున్నాయి. నేర నియంత్రణలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ఆయా ప్రాంతాల్లో దొంగతనాలు జరిగినప్పుడు ముఖ్య భూమిక పోషించే సీసీ కెమెరాలు పనిచేయకపోవడం తొర్రూర్ మున్సిపాలిటీ, పలు గ్రామాల్లో ఇసుక అక్రమాణ, మద్యం గంజాయి సేవించి ఆకతాయిల హల్చల్ చేస్తున్నారు.అమ్మపురం గ్రామంలో గూడిల్లి సైదులు అనే వ్యక్తి మేడారం జాతరకు వెళ్లడంతో అతని ఇంటిలోని 20వేల రూపాయలను దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే శనివారం రాత్రి మద్దెల బాబు అనే వ్యక్తి బైక్ దొంగతనం జరిగింది. అమ్మాపూరం, మాటేడు గ్రామాల్లో దేవుని గుడిలో దొంగతనాలు ఈ మధ్యకాలంలో జరిగింది. సీసీ కెమెరాలు ఏర్పాటు లేకపోవడం వల్ల కొన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాలు చుట్టూ ఏర్పాటు చేసిన బడ్డీ కొట్లలో సిగరెట్లు కొని గంజాయిని ఆ ప్రాంతంలో సేవిస్తున్నారని పలు గ్రామపంచాయతీ ప్రజల ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాల సంభవించినప్పుడు బాధ్యులైన వారిని, దొంగతనాలకు పాల్పడిన దొంగలను గుర్తించడం పోలీసులకు కష్టతరంగా మారింది. తొర్రూర్ పలు ప్రాంతాల్లో సీసీ కెమెరా ఏర్పాటు పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసిన కూడా కొన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల తొర్రూర్ బైక్ దొంగతనాలు, మరి దేవుని గుడిలో దొంగతనాలకు తావునిస్తున్నాయి.

యాక్సిడెంట్లు, ఇతర గొడవలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల పోలీసు వారు కొంతవరకు నియంత్రించ గలిగారు. కానీ గ్రామాల్లో మాత్రం సీసీ కెమెరాలు అలంకారణప్రాయంగా మాత్రమే ఉన్నాయని అమ్మాపురంతో పాటు పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులకు గ్రామ ప్రజాప్రతినిధులు కలగజేసుకొని నేర నియంత్రణ ముఖ్య పాత్ర పోషిస్తున్న సీసీ కెమెరాలు, మరమ్మత్తుల పాటుగా అవసరమైన చోట్ల ఏర్పాటును చేయవలసిందిగా తొర్రూర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



సీసీ కెమెరాలు లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు : బానోతు సుమన్, దుబ్బతండ



సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో వరంగల్ ఖమ్మం రహదారిపై అక్రమ వ్యాపారాలను పోలీసులు గుర్తించలేక పోతున్నారు. అధికారులు సత్వరమే సీసీ కెమెరాలను వినియోగంలోకి తీసుకువచ్చి అక్రమ వ్యాపారాలు, దొంగతనాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

జోరుగా రేషన్ బియ్యం దందా..?

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని చీకటాయపాలెం, పలు గ్రామాల్లో రేషన్ బియ్యం దందా మూడు పూవులు ఆరు కాయలుగా విరజిల్లుతుంది. రెవెన్యూ అధికారుల అండదండలతో రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది.మండలంలోని చీకటయపాలెం గ్రామంలో రేషన్ డీలర్ వద్ద, చుట్టుపక్కల గ్రామాల్లోని రేషన్ కార్డుల ద్వారా వచ్చిన రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు లబ్ధిదారుల నుండి కొనుగోలు చేస్తూ అదే బియ్యాన్ని రీసైక్లింగ్, పౌల్ట్రీ ఫార్మ్‌కు తరలిస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా ఆదివారం చీకటాయపాలెం గ్రామంలో కొనుగోలు చేసిన బియ్యాన్ని గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఓ ఇంటిలో రీ సైక్లింగ్ చేస్తున్న విషయాన్ని స్థానికులు విలేకరులకు తెలియజేయడంతో విలేకరులు వస్తున్న విషయాన్ని పసిగట్టి వాహనాన్ని సగంలోడ్‌తో పంపిస్తూ రోడ్డుపై అడ్డంగా దొరికారు. వాహనాన్ని విచారించడానికి ప్రయత్నించడంతో వాహనాన్ని దారి మళ్లించి తప్పించుకున్నారు. ఈ తతంగం అంతా రెవెన్యూ అధికారుల అండదండలతో నడుస్తున్నట్లు చీకటాయపాలెం గ్రామస్తులు తెలిపారు.

ఐటీడీఏ పీవోగా చిత్రా మిశ్రా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ఏటూరునాగారం ఐటీడీఏ పీఓగా చిత్ర మిశ్రా ఆదివారం విధుల్లో చేరారు. ఐటీడీఏ పీఓగా ఇక్కడ పనిచేసిన అంకిత్‌ను నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్‌గా బదిలీ చేస్తూ గత నెల 12న ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే మేడారం జాతర ఉండడం వల్ల అంకిత్ పీఓగా కొనసాగారు. ఎన్ని రోజులుగా చిత్రా మిశ్రా మేడారం అదనపు బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహించారు. అయితే నేటి నుంచి ఐటీడీఏ శాశ్వత పీఓగా చిత్రమిశ్రా విధుల్లో చేరారు . నేడు (సోమవారం) జరిగే గిరిజన దర్బార్‌కు సైతం అన్ని శాఖల అధికారులు రావాలని పీఓ ఆదేశాలు జారీ చేశారు. దర్బార్‌కు రానీ వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని వెల్లడించారు.

యువకుడి మరణం బాధాకరం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు



యువకుడి మరణం బాధాకరమని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన నల్గొండ చంటి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఆమె పరార్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు రూ.2000 ఆర్థిక సాయం అందించి దాతత్వం చాటుకున్నారు, తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

పోలియో రహిత సమసమాజమే లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

పోలియో రహిత సమ సమాజమే ఏర్పాటే తమ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి సంవత్సరం పోలియో చుక్కలు వేయించి పిల్లలు పోలియో బారిన పడకుండా కాపాడుకోవాల్సిన భాద్యత అందరిపై ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తున్నామని అన్నారు. ఈ రోజు పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు మార్చి 4, 5వ తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలియో చుక్కలు వేస్తారని వివరించారు. వైద్య శాఖ అధికారులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పోలియో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచారని తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదేళ్ల లోపు పిల్లలు 34,728మంది ఉన్నారని, 14 పీహెచ్‌సీల్లో 296 పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 14 మొబైల్ టీమ్స్, 14 ట్రాన్సిస్ట్ పాయింట్స్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, అన్వేషిని, ఉమాదేవి మాస్ మీడియా ఆఫీసర్ శ్రీదేవి, సిహెచ్ఓ డా. రాజయ్య, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలియో భారీ నుండి కాపాడుకోవాలి

జిల్లా ప్రిన్సిపాల్, జూనియర్ సివిల్ జడ్జి

భూపాలపల్లి టౌన్ : భవిష్యత్తు తరాన్ని పోలియో భారీ నుండి కాపాడుకోవాలని,రెండు చుక్కల పోలియో డ్రాప్స్ పిల్లలను అంగవైకల్యం నుండి కాపాడుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ రామచంద్రారావు అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం పురస్కరించుకొని పట్టణంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో జడ్జి హాజరై మాట్లాడారు. పోలియో చుక్కల కార్యక్ర మంను వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే పోలియో చాలా వరకు తగ్గిందని, ప్రజలందరిలో అవగాహన పెరిగిందని, అయినప్పటికీ ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా 0-5ఏండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని సూ చించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి అఖిల, డీఎంహెచ్ఓ మధుసూదన్, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వానపకాల రాజయ్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, న్యాయసేవా ధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.











పోలియో చుక్కలు తప్పనిసరి :

చిట్యాల : 0-5ఏండ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆదేశాల మేరకు ఏఎన్ఎం సుమలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమం ఎంపీడీవో రామయ్య, డాక్టర్ నవతతో కలిసి ఎంపీపీ హాజరై చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఎంపీటీసీలు కట్కూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, హెల్త్ అసిస్టెంట్ సుదీర్, కార్యదర్శి రవి ఏఎన్ఎం జయలత, మౌనిక ఆశ వర్కర్లు విజయ, మానస, విశాల, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ అన్నారు. ఆదివారం బుద్దారం గ్రామంలో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఒక్కరు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు.

టేకుమట్ల :పోలియో రహిత సమాజాన్ని నిర్మించ దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెలిశాల పిహెచ్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఆస్పత్రి వైద్యాధికారి ఆశాజ్యోతి, ఎల్ టి బుచ్చిబాబు, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

రేగొండ : పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎంపీపీ లక్ష్మి, వైద్యాధికారి హిమబిందు అన్నారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పోలి యో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వ్యా ప్తంగా 0-5ఏండ్లలోపు పిల్లలు మొత్తంగా 5533మంది ఉన్నారని, 40 వాక్సినేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 156 మంది సిబ్బంది పోలియో కార్యక్రమంలో పాల్గొని వివిధ గ్రామాల్లో 5288మంది పిల్లలకు పోలియో చుక్క లు వేసినట్లు తెలిపారు. ఎంపిటీసీ సుమలత బిక్షపతి, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.





పోలియో రహిత సమాజానికి పాటుపడాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య





నవతెలంగాణ- ములుగు

పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కషి చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఆదివారం ఏర్పాటుచేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. జిల్లాలో 0- 5ఏండ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఇటుక బట్టీలు,గోదావరి పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, కాటన్‌మిల్స్ కార్మికులు, ఇతర పర్యాటకులు నివసిస్తున్న ప్రాంతాలలో మొబైల్ టీంల ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నామని తెలిపారు. బస్టాండ్ల వద్ద ట్రాసీట్, బూత్‌లు ఏర్పాటు చేసి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నామని తెలిపారు. సోమ,మంగళవారం ఇంటింటికి సందర్శించి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు విజయవంతం చేయాలని కోరారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత వెలీన, జిల్లా పిల్లల సంరక్షణ అధికారి ఓంకార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ పాల్గొన్నారు.

మంగపేట : పోలియో రహిత సమాజా నిర్మాణం కోసం పాటుపడాలని మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యమున అన్నారు. ఆదివారం చుంచుపల్లి ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యులు వేణు, పీహెచ్ఎన్ శైలజ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వాజేడు : వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పెనుగోలు గుట్ట గ్రామంలో వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో ఆదివారం పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ మధుకర్, గ్యానస, సీహెచ్ఓ సూర్యప్రకాశరావు, వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, కోటిరెడ్డి, ఏఎన్ఎం నాగేంద్ర కుమారి, లలిత కుమారి, ఛాయ దేవి, రాజేశ్వరి, కన్యాకుమారి, హెల్త్ అసిస్టెంట్స్ చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, శ్రీను వాసు రావు, ఆశా కార్యకర్తలు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటిడిఏ : పోలియో చుక్కలతో చిన్నారులకు పూర్తి ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆఫ్రిన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆఫ్రిన్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఏఎన్ఎం సులోచన, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీరో కరెంటు బిల్లు అందజేత



నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో రెండు పథకాలు అమలు కాగా ఆదివారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో 200 యూనిట్ల లోపు ఉన్న లబ్ధిదారులకు ఉచిత కరెంట్ జీరో బిల్లును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1 నుండి ఉచిత కరెంట్ బిల్లు, రూ.500కే గ్యాస్ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరో రెండు పథకాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి పేదలకు అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎంపీ ఎన్నికల్లో ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే తెలంగాణ రాష్ట్రం మరింత అభివద్ధి జరుగుతుందన్నారు. రాహుల్ గాంధీకి మన ఎంపీలను గిఫ్టుగా పంపించాలని కోరారు. దీనికోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కావాటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, కో-ఆప్షన్ చోటేమియా, మాజీ సర్పంచ్ కొత్త పద్మా వెంకన్న, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

వనం వీడి జనంలోకి రావాలి

ఎస్సై గట్ల సుధాకర్



నవతెలంగాణ-టేకుమట్ల

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు వనం వీడి జన ప్రవంతిలో కలవాలని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని వెలిశాల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మావోయిస్టులు జన ప్రవంతిలో కలవాలంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను విడిచిపెట్టి అమూల్యమైన జీవితాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వారి కోసం ప్రభుత్వం పునరావాసాలు ఏర్పరచుకోవడానికి కృషి చేస్తున్నదని అన్నారు. వృద్ధాప్య స్థితిలో ఉన్న తల్లి దండ్రులను చూసుకునే బాధ్యత వారిపైనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై అమరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ యువతి కల్తీ మనిత ప్రతిభ...

- ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

నవతెలంగాణ -తాడ్వాయి





ప్రస్తుత రోజుల్లో ఒక్క ప్రభుత్వ కొలువు పొందటమే గొప్ప. అలాంటిది ములుగు జిల్లా తాడ్వాయి మండలం మారుమూల పంభాపూర్ ఏజెన్సీ గ్రామంలో కల్తీ లక్ష్మీనర్సు- లక్ష్మి దంపతుల రెండో కూతురు కల్తీ మనిత జూనియర్ లెక్చరర్, టీజీటీ, పీజీటీ ఉద్యోగాలు సాధించింది. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు కల్తీ రావడంతో స్థానిక మాజీ సర్పంచ్‌లు ఎల్లబోయిన ఝాన్సీ రాంబాబు, పోలేబోయిన కష్ణ, ఉపసర్పంచ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పులుసం రమేష్, నాలి రవి కల్తి సురేష్, వినోద్, సంపత్, రజినీకాంత్ సందీప్ ఘనంగా సన్మానించారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ కూడా సన్మానించారు. గ్రామానికి ఏజెన్సీ ప్రాంతానికి పేరు తెచ్చిన కల్తీ మనితకు శుభాకాంక్షలు తెలిపారు.

కబ్జాదారుల నుండి కాపాడి న్యాయం చేయాలి

- ఓ అనాధ మహిళ వేడుకోలు

నవతెలంగాణ-భూపాలపల్లి



కబ్జాదారుల నుండి కాపాడి తన ఇంటి స్థలాన్ని తనకు ఇప్పించాలని ఓ అనాధ మహిళ డోగారి లావణ్య వేడుకుంది. ఆదివారం జిల్లా కేంద్రంలోని కష్ణ కాలనీలో ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని కష్ణ కాలనీలో 20ఏండ్లకు పైగా నివాసం ఉంటున్నట్టు చెప్పారు. తన తల్లి దండ్రులు మరణించడంతో తన మేన మామ, ఇంటి పొరుగు వారి సహకారంతో పెళ్లి చేసుకుని అత్తవారింటికి వెళ్లానన్నారు. గతంలో ఓ బీఆర్ఎస్ నాయకుడు తన ప్లాటును కబ్జాచేసి ఇతరులకు అమ్ముకొని రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ విషయమై పోలిస్ స్టేషన్‌లో, రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిదులు, కాలనీవాసుల సమక్షంలో తన భూమిని ఇస్తామని కబ్జా దారులు ఒప్పుకున్నారని అన్నారు. ఈక్రమంలో తనకు భూమి ఇచ్చేది లేదని, వెళ్లి పోమ్మంటున్నారని వాపోయారు. తనకు సహకారం అందిస్తున్న ప్రజాప్రతినిధులపై అభియయోగాలు మోపుతున్నారన్నారు. దీంతో ఎవరు సహకారాన్ని అందించడానికి భయపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

మేడారంలో కొనసాగుతున్న సందర్శకుల రద్దీ

- సమ్మక్క-సారలమ్మను

దర్శించుకున్న నిమ్స్ ఉద్యోగులు

నవతెలంగాణ -తాడ్వాయి







మేడారంలో మహా జాతర ముగిసినా కూడా సందర్శకుల రద్దీ కొనసాగుతోంది. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మహా జాతర నిర్వహించారు. 28న తిరుగువారం నిర్వహించారు. ఆదివారం కూడా ప్రజలు తండోప తండలుగా కదిలొచ్చారు. దీంతో మేడారం ఆలయ ప్రాంగణం అంతా సందర్శకులతో కిటికిటలాడింది. ఆర్టీసీ సేవలు కూడా కొనసాగుతున్నాయి. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజులకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బందాలు కూడా వచ్చి వనదేవతలను దర్శించుకున్నారు. అలాగే హైదరాబాద్ పంజాగుట్ట లోని నిమ్స్ హాస్పిటల్ ఉద్యోగులు సతీష్, శ్రీను, విశ్వాస్, వైద్య సిబ్బంది వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలి కారు. వనదేవతల దర్శించుకున్న అనంతరం అడవి ప్రాంతంలో సహపంక్తి భోజనాలు చేశారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-మంగపేట

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన సంఘటన ఆదివారం మండలంలోని శనిగకుంట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. శనిగకుంట గ్రామానికి చెందిన పెద్దల దేవేందర్, రజిత వారి ఇంటి సమీపంలోని బోరుబావి వద్దకు వెళ్లగా అకస్మాత్తుగా ఇంట్లో నుంచి పెద్దయెత్తున పొగతో కూడిన మంటలు వచ్చాయి. వెంటనే మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా అప్పటికే ఇంట్లో ఉన్న దుస్తులు, నగదుతో సహా బియ్యం బీరువా కాలిపోయాయి. సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని భాదితులు తెలిపారు. సర్వం కోల్పోయి వీధిన పడ్డ తమను ప్రభుత్వం ఆదుకోవాలని దేవేందర్ రజిత దంపతులు కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట ఎస్సీ కాలనీల సీసీ రోడ్డు పనులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి ధనసరి సీతక్క చొరవతో సీసీ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ, బెనర్జీ, చందార్లపాటి శ్రీనివాస్ రావ్, బోనుగు హనుమంత రావ్, తదితరులు పాల్గొన్నారు

మహిళా ఉద్యోగులందరికీ క్రీడలు

టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు పోలురాజు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా మహిళా ఉద్యోగులందరికీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు టీఎన్జీవోఎస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు ఆదివారం విలేకర్లకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రీ పాటి సహకారంతో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. ములుగు జిల్లాలోని గిరిజన భవన్ లో క్రీడలు కొనసాగుతాయని అన్నారు. షటిల్ క్యారం టెన్నికాయిట్ అంతాక్షరి లెమన్ జ్యూస్ మ్యూజికల్ చైర్ చెస్ స్కిప్పింగ్ సింగింగ్ ఇలా తదితర క్రీడలు నిర్వహిస్తారని అన్నారు. ఈనెల 7న కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలందరూ 87900 50058 ,9949638724లో సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | మార్చి 04, 2024 | www.navatelangana.com

రూ.50 లక్షల పరిహారం చెల్లించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

నవతెలంగాణ - ములుగు

టోల్ ప్లాజా పై నుంచి పడిన యువకుడి మతుడి కుటుంబానికి 50 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలనీ బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు గాదం కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బలరాం మాట్లాడారు. మలుగు జిల్లా వెంకటాపురం మండలంలోని జవహర్ నగర్ టోల్ ప్లాజా పైనుంచి కింద పడి యువకుడు కళ్యాణ్ మృతి పై ఉన్నత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు ఇంచర్ల గ్రామానికి చెందిన కళ్యాణ్ మూడేళ్లుగా టోల్ ప్లాజా లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడని అన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి రామరాజు జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'అశోక్ కుమార్'ను కలిసిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్

నవతెలంగాణ - ములుగు

ములుగు, భూపాలపల్లి జిల్లాల ఓఎస్డి గా సమర్థ వంతంగా బాధ్యతలు నిర్వర్తించి పదోన్నతి పై మంచిర్యాల డిసిపిగా బదిలీపై వెళ్తున్న అశోక్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ గొల్లపల్లి రాజేంద్ర గౌడ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా అత్యున్నత ఉద్యోగాన్ని పొందినందుకు అభినందలు తెలిపారు. అలాగే అశోక్ కుమార్ ములుగు జిల్లాకు ఓఎస్డిగా బాధ్యతలు సమర్థవంతంగా నడిపాడని, మేడారం జాతరను విజయవంతం చేయడంలో ఎంతో కృషి చేశానన్నారు.

జర్నలిస్ట్ సుధాకర్‌కు అడిషనల్ ఎస్పీ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టు తడుక సుధాకర్‌ను అతని సోదరులైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తడుక కుమార్,తడుక తిరుపతిని ఆదివారం భూపాలపల్లి అడీషనల్ ఎస్పీ అంగేత్ నరేష్ కుమార్, హైదరాబాద్ లోని శంషాబాద్ ఛీఫ్ ఏర్ క్రాఫ్ట్ ఇంజనీర్ అజ్మీర విజయ్ నాయక్, నర్సంపేట ఏరియా హాస్పిటల్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయ్ సింగ్, ఉష దంపతులు, నర్సంపేట ఎల్ఐసి కంపెనీ డీఓ వెంకటయ్య, శాంత కుటుంబ సభ్యులు పరామర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన తడుక భూమయ్య(85) ఇటీవలే అనారోగ్యంతో మతిచెందారు. కాగా భూమయ్య చిత్రపటానికి వారుపూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బూర రాజు,శత్రునాయక్, రుక్మాబాయి, కాటారపు శ్యామ్, అజయ్, అనీల్, నిఖిల్, నితిన్, అక్షయ్, దేవేంద్ర, శ్వేత పాల్గొన్నారు.

'గట్టమ్మ' దేవాలయంలో ముదిరాజ్‌లే పూజారులు

మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ - ములుగు

8 దశాబ్దాల క్రితం మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరకు వెళ్ళే దారిలో ములుగు మండలం లోని జాకారం గ్రామంలో వెలిసిన గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్‌లే పూజారులనిమెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్,జాకారం గ్రామ గట్టమ్మ ముదిరాజ్ (తెనుగు) పూజారుల సేవా పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షులు ఈర్ల చేరాలు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో పులి దేవేందర్ మాట్లాడారు. 1953లో గట్టమ్మ దేవాలయం ఏర్పాటు చేసుకుని ముదిరాజులే పూజలు నిర్వహించేవారన్నారు. 1998లో ములుగు ప్రాంతం వారు తమ ఏరియా అనడంతో సర్వే చేయించగా జాకారం గ్రామ పరిధిలోనిదేనని సర్వే రిపోర్టు ఇచ్చారన్నారు. అనంతరం తరువాత ఆంధ్రప్రదేశ్ నాయకపోడు సేవా ట్రైబల్ సంఘం రి.నెం.1082/93 సష్టించి అప్పటి కలెక్టర్‌ని మోసం చేసి కోర్టు స్టే తెచ్చుకున్నారన్నారు. అనేక పరిణామాల అనంతరం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్ లే పూజారులు అని కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ ఉత్తర్వులు అమలు చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు నీరటి రాజు, ములుగు జిల్లా మెపా కన్వీనర్ అచ్చునూరి కిషన్, కష్ణ, చిరంజీవి, ఈర్ల చేరాలు, దండబోయిన రఘుపతి, శామంతుల సమ్మల్లు, కొమురయ్య, అన్నెబోయిన రవీందర్, భద్రయ్య, మల్లయ్య, జనార్దన్, ఒద్దుల ఐలయ్య, అనుప కొమురయ్య, వనం ఐలుకోమురు,రుద్రబోయిన రమేష్,ఈర్ల మొగిలి,వనం సునీత, మెపా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మండలంలో జోరుగా.. బెల్ట్‌షాపుల నిర్వహణ !

కన్నెత్తిచూడని ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-రేగొండ

బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరుపకూడదని మద్యం అధిక ధరలకు విక్రయించరాదని సమయం దాటిన తర్వాత అమ్మకాలు జరపవద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అయినా మండలంలో ఎవరు పట్టించుకోవట్లేదు. మండల కేంద్రం మొదలుకొని మారుమూల పల్లెల వరకు కిరాణం కొట్టులు, పాన్ షాపుల్లో, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి యథేచ్ఛగ ఆ బెల్ట్ దందా నిర్వహిస్తున్నారు. ఉదయం పూట వాహనాల్లో తీసుకుని వచ్చి వైన్ షాపుల యజమానులే బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారని సమాచారం.

మండల కేంద్రంలో 3 వైన్ షాపుల ఉండగా వాటి యజమానులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులకు మందు విక్రయించేందుకే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. రెండు షాపుల్లో



ప్రత్యేకంగా బెల్ట్ షాపులకు కౌంటర్లు ఏర్పాటు చేసుకున్నారని తెలిసింది. పేరున్న బ్రాండ్లను క్వార్టర్ బాటిల్ పై రూ.20 వరకు ఎక్కువ రేట్లకు బెల్ట్ షాపులకు తరలిస్తున్నట్టు సమాచారం. మొదట ఎమ్మార్పీ పై రూ.5 అదనంగా అమ్మిన వైన్ షాప్ ల నిర్వాహకులు, ఇప్పుడేమో సిండికేట్ గా మారి ఏకంగా క్వార్టర్ బాటిల్ పై రూ.20 అదనంగా బెల్ట్ షాపు నిర్వాహకుల వద్ద తీసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తిరిగి వారు మరో రూ.20 అదనంగా మద్యం బాబుల నుంచి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. మండలవ్యాప్తంగా ఇలా సుమారు 220 బెల్ట్‌షాపులు యథేచ్ఛగా నడుస్తున్నా పట్టించుకోని దుస్థితి నెలకొంది. కాగా అదనంగా క్వాటర్‌పై రూ. 50 భారం పడుతుందని మద్యం బాబులు గగ్గోలు పెడుతున్నారు. అలాగే చిట్యాల రోడ్డుపై ఉన్న వైన్ షాపు జనావాసాల మధ్య ఉండడంతో వైన్ షాప్ కు ఇరువైపులా నివసించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అటు ప్రజలు ప్రయాణికులు పనుల నిమిత్తం షాప్ ముందు నుంచి నడవాలంటే జంకుతున్నారు. ఇదే విషయమై ఎక్సైజ్‌శాఖ అధికారులను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటు లోకి రాకపోవడం గమనార్హం. ఇప్పటికైనా బెల్ట్ షాపులను నివారించి షాపులు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధికారులు హైదరాబాద్ వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ సంక్షేమం, పోలీస్, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన అభ్యర్థులు హైదరాబాద్ వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబందిత అధికా రులను ఆదేశించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ప్రభుత్వ గురుకుల లెక్చరర్స్, టీచర్స్, పోలిస్, మెడికల్ సిబ్బందికి నేడు హైదరాబాద్‌లో నియామాక పత్రాలు అందించే కార్యక్రమానికి హైదరాబాద్ తీసుకెళ్లేందుకు ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయా ల్లో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటుపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఎల్‌బి స్టేడియంలో నేడు సాయంత్రం 4.30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందచేస్తారని తెలిపారు. జిల్లా నుండి 65 మంది అబ్యర్థులు వివిధ పోస్టులకు ఎంపికయ్యారని వా రందరు హైదరాబాద్ వెళ్లాల్సి ఉన్నందున ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బస్సులకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. తిరిగి క్షేమంగా ఇల్లు చేరే వరకు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి బస్సుకు లైజన్ అధికారులను ఏర్పా టు చేయాలని తెలిపారు. హైదరాబాద్ వెళ్లే అభ్యర్థుల సమాచారం పోర్టల్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఉద యమే జిల్లా కేంద్రం నుంచి బయలు దేరాలని నిర్దేశం చిన సమయం లోగా హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియానికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఇందు కొరకు ఆయా శాఖల అధికారులు నియామకపు ఉత్తర్వులు అందుకోనున్న అభ్యర్థులకు ముందస్తుగా సమాచారం అందించి సమాయత్తం చేయాలని చెప్పారు. దూరపు ప్రాం తాలల్లో ఉన్న అభ్యర్థులు ముందుగానే జిల్లా కేంద్రానికి చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్ర భుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలల్లోను, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈనెల 4,5 తేదీల్లో మహిళా ఉద్యోగులకు క్రీడలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ- ములుగు

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 7న జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహింస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 4, 5వ తేదీలలో జిల్లా మహిళా ఉద్యోగులందరికీ ఈ క్రింది క్రీడా పోటీలు జిల్లాలోని గిరిజన భవన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తామని అన్నారు. 4వ తేదిన చెస్, క్యారమ్స్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, స్కిప్పింగ్ 5వ తేదిన షటిల్, టెన్నికాయిట్, అంత్యాక్షరి, టగఫ్ వార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా ఉద్యోగులందరూ 87900 50058 కే మేఘన, కార్యదర్శి (మహిళా విభాగం), 9949638724 పి శ్రీవాణి, సహ కార్యదర్శి



(మహిళా విభాగం)ని సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలలో పనిచేసే ప్రతి మహిళా ఉద్యోగిని ఈ క్రీడా పోటీలలో పాల్గొనే లా ప్రోత్సహించాలన్నారు. క్రీడా పోటీలు కలెక్టర్ ప్రారంభిస్తారని అన్నారు. అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

మెపా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మామిడి పవన్ ముదిరాజ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని మెపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి రేగుల మొగిలిముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పుట్ట తిరుపతి ముదిరాజ్, జిల్లా ప్రధానకార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఎంప్లాయీస్, ప్రొఫెషనల్స్ రాష్ట్ర, జిల్లాల సభ్యులు పోలు పరమేశ్వర్, రమేష్, అల్లే దశరథం, జిల్లా ఉపాధ్యక్షులు పడమటి నరేష్ చెక్క బాబురావు, ఉప్పరి ప్రవీణ్ సోనబోయిన రంజిత్ రేగుల అరుణ్, పులి శ్రీధర్ సబ్ ఇంజనీర్ జిల్లా కోశాధికారి జోడు ఈశ్వర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చాడ కష్ణస్వామి ముదిరాజ్, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన పల్లేర్ల తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శించారు. ములుగు మండలం సర్వపూర్ గ్రామానికి మద్రి రామచంద్రయ్య మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.